# మల్లెమొగ్గల గొడుగు

## అంటరానోళ్ళ ఆత్మకతలు

### ఎండ్లూరి సుధాకర్

ఆ దివాలల్లో సరోజినత్త మా వూరి కోడలంటే ఎవురూ నమ్మేవోళ్ళు కాదంట. మా యత్తకి కులం బలం లేదు గానీ, వుంటే ఈవరకి మంత్రైపొయ్యేది. అట్టగాకుంటే మా వూరికి ప్రెసిడెంటన్నా అయ్యుండేది. రోజులు బాగుండుంటే ఢిల్లీలో పీటేసుకుని కూచ్చునేది. పారలమెంటులోనో, పైస్టారు హోటేల్లలోనో సల్లంగ కూచ్చోని కూల్డ్రింకులు తాగతా వుండేది. అయ్యన్నీ ఎందుకుగానీ మాగ్గూడా పొలం, కులం వుండుంటే మా సరోజినత్త ఇందిరమ్మంత పైల్లేకి వచ్చుండేది. మరవలో సంకటిముద్ద తినే బాద తప్పను. మాదిగ రాత యినప గీత తుడిసేత్తే పోద్దా? మా యత్త కాంగిరేసోల్ల యెంబడి యియాల్టికి గూడా కుశాలగ తిరగతా వుంటది. లారీ ఎక్కిందంటే ఎంత దూరవూరైనా బోయి రావలిసిందే. కాంగిరేసోల్లని ఏమన్నా అన్నమా! కయ్యున లేస్తది. సొతంత్రం వొచ్చినప్పటాల ముంచీ గాదు రాక ముందునించీ ఆమెకి రాజకీయాలు తెల్సు. నెవురూ అన్నా, గాందీ అన్నా బో బత్తి మా యత్తకి. మొత్తం రావిగుంట పల్లెలో పెద్ద సదువు సదివింది మా యత్తే! ఇయాల్టిదాకా అంత సదివినోల్లు మా యాడోల్లలో యింగెవురూ లేరు. ఆమె యాందన్నా సదవతా వున్నా రాస్తా వున్నా అందురూ సిత్రంగ జూస్తా బిత్తర బొయ్యేవోల్లంట. ఇదంతా యాభై యేళ్ళకింద జరిగిన మాటంట. ఇంతకీ సరోజినత్త జదివింది అయిదో తరగతి.

* * *

వేను అత్తని పలకరిచ్చుకుందాము గదాని పెయత్నం జేసేదాంట్లో బడ్డ. అంతట్లో సరోజినత్తే ఆకువక్క నవల్తా ఎదురుబడ్డది.

"యాందల్లుడూ కయిగడతా, కతల్రాస్తా వుండావంటనే, యేం నేను మతికి రాలా?" అనడిగింది.

"లేదత్తా! నీ కాడికే వస్తా వుండా! ఇంగ నువ్వే ఎదురుబడితివి"

"సరేలేయ్యా! రచ్చబండ మీన కూసుందము రా! సల్లగుంటది" అని రాగిసెట్టు కాడికి దీసకబొయ్యింది.

ఇంక ఆ మాటా యీ మాటా మాట్లాడతా వుండంగా సరోజినత్త నా మొకంలోకే జూస్తా కళ్ళనీళ్ళు పెట్టుకుంటా వుండది. గొంతంతా వొనికిపోతా వుంది.

"యాందత్తా? ఎందుకట్టా అయిపోనవు?" అనడిగిన వేను.

"యాం జెప్పేదయ్యా? నీ కళ్ళు జూస్తావుంటే కండ్లుబోయిన మీ వాయన కావొస్తా వుండడు. మన ఊరొదిలి పట్నం బొయ్యినాడు. ఇంగంతే! ఆయన్ని పట్నరి మింగేసిందయ్యా! పట్నంలో డబ్బులుంటయ్యి గానీ పేగులుంటయ్యా, ప్రేమలుంటయ్యా? అప్పట్లో మీ యబ్బ గుర్రం మాదిరి తిరిగేవోడు. కండ్లు బొయ్యి గోడలు బట్టుకోని తిరిగే కాడకి దిగజారె. మాయదారి పట్నం మా దేవయ్యని మాయం జేసిందయ్యా!

మా రోజులే అలాగ్గా వుండేది సుదయ్యా! నాకేవన్నా సిన్నప్పడే పెళ్ళయింది. ఒక్కోసారి మా యత్తమీద తగూలేసుకోని మట్టిరోడ్డ మీనకొచ్చి కూసున్నేదాన్ని. అప్పుడు మీ వాయనమ్మే మరవలో మజ్జిగన్నమెత్తుకోని ఆ రోడ్డు కాడకొచ్చి బతిమాలి బెట్టేది.

వలబైయారు సంమచ్చరంలో గావాల మార్టిమ దొర మమారికొచ్చిందు. కనిగిరి మినను కాంపాండులో మా వాయన ఆ దొర కాడ డ్రయివోరుగా వుండేవోడు. ఇంగ వేమ అక్కన్నే అయిదు వరకి సదివినా. అంత సదివినోల్లు రావిగుంటపల్లెలోనే లేరు.

అప్పడే నా పెళ్ళయింది.

"అత్తా! మామకి నువ్వెంత కట్నం ఇచ్చినావు?" అత్త మాటలకి అడ్డం తగలతా అడిగినా.

సరోజినత్తకి అంత కోప మేడనించి వొచ్చిందో నాకర్థం కాలా! కేకరిచ్చి వూసి నా సాయ జూసింది.

వేనే గొడ్డు బెదిరినట్టు బెదిరిపోయినా!

"నేనేంది ఒకడికి కట్నమిచ్చేది? నాకే వంద రూపాయలిచ్చిండ్లా ఓలి కింద! మొగోడినేంది డబ్బులిచ్చి కొనుక్కునేది? సిగ్గుండబల్లే కట్నం దీసుకోడానికి. కొడుకుల్ని గన్నోళ్ళు యాం జేస్తుండరు? కట్నాల కోసం ఎగబడుతుండరు. మనోళ్ళలో కట్నాల మాటున్నాదా? యీ గొప్ప కులపోల్లని జూసి గదూ! మనోల్లు నేర్సుకున్నది. ఇప్పడిప్పుడు మనోల్లు గూడా కొడుకుల్ని బాగా సదివిచ్చి పెళ్ళిజేస్తే యాడేడి డబ్బంతా రావాలన్న పట్టుదల కొడుకుల్ని గన్నోల్లకుంది. ఆడపిల్లల్ని గన్నోల్లు యాం జేస్తరు పాపం? ఈ తప్పంతా మంది గాదులే! ఈ కట్నం యాన్నుంచొచ్చిందో వాల్లది. వాల్లు బెట్టిన బారాన్ని ఈ లేబరు కులమంతా మోస్తా వుండాది. ఇప్పుడు జూడు సుదయ్యా మరి! కూటికి లేనోడు, అలాలు రానోడు గూడా కట్నాలకెగబడుతుండారు.

ఆడకూతుల్లకి సుకం లేకుండా జేసింది ఈ కట్నం గదంటయ్యా! ఆడకూతుల్లు గోరవంగా బతికినప్పడే గదా ఇల్లయినా, దేసమైనా కుసాలగుండేది. ఆడోల్లని దుక్కపెట్టి ఏనా బట్ట బాగుపడతడు?" ఉరిమినట్టుగా మాట్లాడతా వుంటే కత్తికి పదును బెడుతున్నట్టే వుండింది.

సదివింది ఐదో తరగతే గానీ, లోకాన్ని శానా సదివింది. బయమన్నదిలే. లొంగి వుండడమన్నదిలే!

* * *

"మనూళ్ళో ఆకుల పెదచ్చమ్మని ఒక రెడ్డమ్మ

వుంది నాయనా! ఒకసారి నేను వూళ్ళోనించి వస్తావుంటే, ••
• 'ఒసే నార్తోడి కోడలో! ఒసే నార్తోడి కోడలో!' అని అరస్తా వుంది నన్ను".

"యాందత్తా? అట్టంటే అర్థమేంది?" అనడిగినా తెల్లమొకమేసి.

"మా తోడికోడలు పేరు నారమ్మ అయితే అందరూ నారీ అంటరు. అందుకని నన్ను నారి తోడికోడలా అన్నదామె.

ఓ పిల్లో! ఒసేయ్! అంటూ పిలుస్తా వుంది. మామిడి నారాయణ ఇంటికాడ ఎనక్కి దిరిగి 'యాందీ?' అన్న.

అన్నదా రెడ్డమ్మ తెగిపోయిన పాతసెప్పలు సూపిచ్చి 'ఈ సెప్పలు యోవానుగాడికియ్యి' అని మట్టు లేకుండా నిర్లచ్చంగా అదిలిస్తా వుండాది. యోవానంటే నాగమ్మ మరిది. ఇంగ నాకు మండింది.

'నా కాలిచెప్ప జూడు ఎట్టుండదో! నా ఒక్క చెప్ప కరీదు లేదు నీ తెగిపోయిన సెప్పలు. నన్ను దీసక పోమంటుండవా? బుద్దిలేకుండా మాట్టాడగాక. మరియాదగా బిలువు. ఇట్టా రవ్వగ మాట్టాడం పద్దతి గాదు' అన్న.

ఇంక ఆవంతవే మామిడి నారాయణ బయటికొచ్చి ఆ రెడ్డమ్మకే జెప్పినాడు. 'అట్టా బిలవబాకు. వాళ్లు మరియాద గలోల్లు. ఆ పిల్ల అంతో ఇంతో సదువుకుంది. ఆసేయ్, ఒసేయ్ అని బిలవడం పద్దతి గాదు' అని సర్దిజెప్పినారు.

నేనట్టా తిరగబడతావని రెడ్డమ్మ అనుకోలా! అప్పట్నుంచి మరియాదగనే వుంటది. రెడ్డమ్మయితే ఎవుడికెక్కువ? నీది నువ్వు దింటవు. వాది నేను దింట. 'అమ్మా! ఈ సెప్పలు దీసకబొయ్యి నీ ఆడబిడ్డ పెనిమిటికియ్యి' అంటే ఎట్టుంటది? 'ఒసేయ్' అంటే ఏమరదం?

ఏమి? నేను సెప్పలు కుట్టేదాన్ననా? మాదిగనా? నాకూ ఆత్మగవురం వుండబళ్ళే! మంచిగ జెబితే నేను యిననా? నోటికి కూడు తింటుండమే! అంత పెడసరంగ అవుమానిచ్చి మాట్టాడితే ఎట్టా! కుదురుద్ది?"

* * *

"అత్తా! మరి నీ సంగతే నువ్వు జూసుకున్నవా? వూరోల్ల సంగతి గూడా ఏమన్నా పట్టిచ్చుకున్నవా?" అనడిగా.

"ఎందుకు పట్టిచ్చుకోలా? ఒకసారి మనూల్లో పట్టపగులే అన్నేయం జరగతా వుండినాది. మనం పండిచ్చిన సొద్దల్ని ఎక్కువ దరకి కనిగిరోల్లకి అమ్ముకుంటుండారు ఆసాములు. సొద్దలు మనకి బిగిచ్చి దర పెంచి అమ్ముకున్వాలని పెయత్నం జేస్తున్నరు.

ఆవంతవే గురయ్య బావొచ్చి 'అమ్మే, సరోజినమ్మా! మనూరి ఆసాములు మోసం జేస్తుండారు' అని సంగతి జెప్పిండు.

'యాందే? ఇప్పడేం జేస్తము?' అన్నది నార్కక్క.

ఇంగ నేను కోక బిగిచ్చి, చెన్నన్న, తలారీ, ఇంగా కొంతమందిని యంటబెట్టుకోని గింజలెత్తే లారీ కాడికి బొయ్యి లారీ ఎక్కి నిలబడిన.

'బోడిమామా! ఆవు లారీ, గింజలు లారీకెత్తొద్దు' అన్న.

పగిడాల బోడిమామంటే ఆ వూరి రెడ్డి. పెద్ద ఆసామి. నేనా మాట అనేరికి

'యిదిగో, సరోజినా! చెప్పిన మాటిని కిందిగి దిగు. నువ్వు నిండు మనిసివి' అనన్నడు రెడ్డి.

'నువ్వు అమ్మటానికి ఈల్లేదు. ఆల్లు కొనడానికీ ఈల్లేదు' అని వాన్ని బాసలో తగులుకున్నా.

'యేం నయా! మా వూల్లో మొగోల్లు లేక నువ్వు కనిగిరి నుంచి వచ్చినవా? ఈ లారీ దాన్యం కిందికి దించి మరియాదగా ఎల్లిపో' అన్నా తెగిచ్చి.

'నీ గుడికి నష్టపరియారం ఇస్తా'నన్నాడు యెంకిరెడ్డిగారు.

'యామ్మే! గుడికి పరియారం ఇస్తానంటుండరు గదా! యాందీ రచ్చ?' అని ఈర మామ అన్నడు.

'అవునయ్యా! వోళ్ళిస్తారు. దాంతో మీరు కల్లూ సారాయి తాగండి. మీకు సరిపోతది. మరి మాకేమి ఆదాయము. మాకు లేబరు గింజలు గావాల' అని గట్టిగా అడిగినా.

'ఆ నీ యంతు నేను జూస్తా!' అన్నాడు పగిడాల బోడిరెడ్డి.

(మిగతా 65వ పేజీలో)



మౌనంగా వుండడమే మంచిదని అనురూప్ అనుకున్నాడు.

కాస్త అటూ ఇటూగా అనురూప్‌లా అనూష కూడా ఆలోచించింది. తరువాత తను కూడా మౌనంగానే నిలబడింది.

తన తండ్రి ఇంత కరెక్టుగా, తమ ప్లాన్ క్లైమాక్స్‌లో వుండగా ఊడిపడడం కూడా ఆమెకు ఆశ్చర్యం కలిగించింది. తను బయటపడితే- తన చేతిలో మూటవిప్పి చూస్తే... అసలు సంగతి బయటకు వస్తుంది! తమ తెలివి తేటల్ని ఉపయోగించి ఇక్కడినుంచి బయటపడాలి! ఇంత దూరం వచ్చి ఇప్పుడు ఫెయిల్ అయితే రేపు తనను నందూకిచ్చి చాలా త్వరగా పెళ్ళిచేస్తారు. స్త్రీని విలాసవస్తువుగా అనుభవించే పరికరంగా తలచే అతడంటే తనకు గౌరవం పోయింది. తను నిజం చెప్పినా దాన్ని అబద్ధంగా సృష్టించి వీళ్లు లేచిపోవడానికి ఆడుతున్న నాటకమని కొట్టిపారేస్తాడు. పాపన్ని తీసుకొచ్చి సాక్ష్యం ఇప్పించినా ఇదీ అందులో భాగమే అంటాడు. తన తండ్రి నందూ మీది అభియోగాన్ని అంత తేలిగ్గా ఈ సమయంలో నమ్మడు. ఆ విషయాన్ని విడిగా చెప్తే కనీసం ఆలోచించేవాడు. ఈ సమయంలో ఏది చెప్పినా తాము అతనిమీద బురద చల్లే ప్రయత్నమే అని కొట్టిపారేస్తాడు.

మరి తను బయటపడే విధానం...?

ఒక ప్రయత్నం చేద్దాం...! అనూష మనసులో అనుకుంది.

వెంటనే కాస్త చీకటిగా వున్న స్తంభం చాటుకు వెళ్ళి నిలబడి... వణుకుతున్న కంఠంతో..

'బాబుగారూ!' అంది.

గజపతి అనురూప్ దగ్గరనుంచి ముసలమ్మవైపుగా రెండడుగులు వేసి...

"ఏమిటి చెప్పు.. కుఱుడి దగ్గర ఎందుకుండవ్!" అన్నాడు.

"ఆడి పెళ్ళాం రాచ్చసి బాబూ! నా పొడంటేనే దానికి గిట్టదు. అది అదిలిత్తా, ఇదిలిత్తా నెత్తిన మొట్టుతా పెట్టే తిండి కంటే అడుక్కుంటా తినే రెండు మెతుకులే వంటపడతయ్ బాబూ. అందుకని బాబూ నాను ఆడి దగ్గరుండను. ఈ బాబు నా బొమ్మలు గీత్తా సేతిలో ఇప్పుడుకే ఐదొందలెట్టాడు. రోజూ ఇంటికాడ తిండెడతన్నాడు. ఇంకో పదిరోజులు నాతోటే పనుందంట! నన్ను సెట్టుక్రింద కూసోబెట్టీ- బజారులో నిలబెట్టీ ఫొటోలు తీసి- ఆటిని మరలా గీత్తన్నాడు. తమరొచ్చి ఈ బాబు గదిలో సూడండి బాబూ! ఎంత సక్కంగ గీత్తాడో.. నన్నో పది రోజులు ఆ బాబు దగ్గరుండనీండి బాబూ! ఆ తరువాత తమరి దగ్గరకొచ్చి ఈ కుఱుడి సంగతేంటో తేల్సుకుంటా!" అనూష అనేసరికి-

"ఆ మాట ముందు చెప్తే నేనే వదిలిపెట్టేవాడ్ని గదే ముసలిదానా...! నీ కొడుకు మాటలు విని అనవసరంగా వాళ్ళతో ఘర్షణపడ్డాను. వాళ్లను వెళ్ళనీ మామయ్యా!" అంటూ నందూ ముందుకొచ్చాడు.

విషయం పక్కకు మళ్ళించడానికి-

"అవును మామయ్యా! మీరు రేపు వస్తారని ఎదురుచూస్తున్నాం!" అని అటు అనురూప్ కూడా వినాలని...

"ఈరోజే పురోహితుడ్ని పిలిపించి ముహూర్తాల సంగతి కనుక్కున్నాం. అనూష కోరిక మీద ఈ నెలాఖరుకు చూడమన్నాం. అప్పటికి కాలేజి ఫస్ట్ టరమ్ పూర్తయి ఓ నెలరోజులు సెలవులు వస్తాయంట..." అన్నాడు.

అనూష ఎందుకు త్వరపడిందో అనురూప్‌కు అర్థమయింది.

విషయం విని గజపతి అలా మోషన్‌లెస్‌గా ఓ క్షణం నిలబడ్డాడు.

అదిగో...

సరిగ్గా అప్పుడు మోగింది ఆ గెస్ట్‌హౌస్‌లోని ఫోన్.

దానికి దగ్గరగా గజపతి వున్నాడు.

వెంటనే దాన్ని ఆయనెత్తాడు.

అవతలినుంచి ఏవో మాటలు! గజపతి ఎదురు మాట్లాడకుండా ఊకొడుతున్నాడు...

"... కొంపమునిగిందిరా నందూ! నేను అనూష కోసం ఎదురుచూస్తున్నా. స్నేహితుల్తో గడిపి కాస్త ఆలస్యంగా వస్తానంది. నిజమే అనుకున్నా!

నేను ఏం తోచక పడుకున్నా!

నా ఎదురుగ్గా కాలెండర్ కాగితాలు ఫాన్ గాలికి ఊగుతున్నాయి. అనుకోకుండా దాని వెనుకనుంచి తాళాల గుత్తి ఠపీమని కిందకు జారి నేల మీద పడింది. నేను ఇదేం చోద్యం అనుకుంటూ వెళ్ళి వాటిని చేతిలోకి తీసుకున్నా. దానికి ఏవో ప్లాస్టర్ ముక్కలు అతికించబడి వున్నాయి. ఎందుకో నాకు అనుమానం వేసింది. గబగబా అందులోంచి బీరువా తాళాలతో బీరువా తెరిచా..

అందులో అనూష కట్టే కోకలు- డ్రస్సులూ లేవు. నగలు కూడా మాయమయ్యాయి. డబ్బు కూడా సగం తీసింది. కొంపదీసి అది వాడితో లేచిపోయిందేమో"

సశేషం...

43వ పేజీ తరువాయి...

'నా యంతు నువ్వేమి జూస్తావు? నేను దలుచుకుంటే నిన్ను పైరుమీన సీలు జేపిస్తా జాగర్త' అని నిలదీసిన.

ఆ రకంగా ఆయన్ని నిలదీసినోల్లు ఎవరూ లేరు. పగిడాల బోడియ్యంటే మనూరి పెసిడెంటు. బోపవరు గలోడు.

'నన్ను నువ్వేమి జేయిస్తవు? యేం జెయ్యలేవు' అన్జెప్పి లారీ ఆపుజేయించి సొద్దలు దించి, కోమటోల్ల ఇల్లల్లోకి దూరి బస్తాలు బయటేసి తలారిని ఆడ కూచ్చోబెట్టినా. చిన్నన్నని దాన్యం కొలువు అన్నా! గుర బావని డబ్బులు ఒళ్ళో యేసుకోమన్నా. మొత్తం లెక్కబెట్టి నారాయణ కియ్యి, సౌబాగ్యానికియ్యి అని అదిలించినా.

'మనూర్లో పండిన సొద్దల్ని మనల్ని గాదని బయటోల్లకి అమ్మతానంటే వూరుకునేదిలే. నేనమ్మనియ్యను. అది బ్లాకి మారకట్టు గాదా? మా సేతులార కస్టబడి, నాటి, తవ్వి నీకు బండించియిస్తే, నువ్వు వేరే వూరికి అమ్ముతవా? రేప్పొద్దు వోల్లా నీకొచ్చి పన్జేసేది?' అని నేను గొడవ బెట్టుకునేదాన్ని.

పోలీసోడొచ్చినా నేను బయపడ్లా నాయనా!"

మా సరోజినత్త సెపతా వుంటే నేనట్టా యింటా వుండిన. ఆలోశన పక్కన బెట్టి అడిగినా. "అతా! నువ్వు ఐదో తరగతి జదివి ఇంత గ్యానం సంపాయిచ్చుకుంటివే! మన ఆడోల్లంతా నీ మాదిరి కొద్దో గొప్పో సదివుంటే మన కస్టానికి పలితం దక్కుండేది. సదువు లేకనే గదత్తా మన బతుకులు వుచ్చుబడినయ్యి" అని నేననేవరికి మా యత్త వక్క పలుకు నోట్లో యేసుకోని ఆకులకి సున్నం పూస్తా వుంది. ఆవాన ఎర్రంగ నోరు తెరిసి ఇట్టా అన్నాది.

"సుదయ్యా! ఆసాముల్దగ్గర ఎంత కాలం యెట్టి జేస్తం? మనకీ భూమనేది వుండాల. బూమి లేనోడు, బొందిలో పానం లేనోడు ఒకటే గదంటయ్యా! ఈ దేసంలో తినేవోడికే బూముండాది. తిండిలేనోడికి ఏముండాది? నోట్లో మట్టి తప్ప. దున్నేవోడికి బూముండదా? కులం లేనోడికి కడుపునిండా తినే రాత లేదా నాయనా? రోజులు మారినయ్యి గానీ మన బతుకులు మాత్రం ఇంకా తెల్లార్లా!"

మా యత్త అట్టా మాట్టాడతా వుంటే బూలోకం మాదిరే నా తల్లో మెదురు కూడా గిర్రున తిరగతా వుంది. సందె సూరీడు మాదిరి ఇంగ నా మొగం గూడా ఎర్రంగ మారిపోయ్యింది. *